**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.19.09.2018.**

**<u>పంట పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగిలించిన కేసులో నిందితుడికి 4 నెలల జైలు శిక్ష</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.156/2015 సెక్షన్ 379 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన గుంటూరుకు చెందిన ధారవత్ నాగరాజు(35)పై ది.19.09.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితుడుకి 4 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో దేవినేని దుర్గాప్రసాద్ ఎలక్ట్రికల్ ఏ.ఇ గారు ది.15.07.2015వ తేది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు మండలం, ఈడ్పుగల్లు పొలాలలో ఉన్నటువంటి పంట పొలాలకు సంబందించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పై నిందితుడు రాత్రి సమయంలో ఎవరూ చూడకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలు కొట్టి దానిలోని కరీదైన కాపర్ వైరును మరియు దానిలోని కరెంట్ ఆయిల్‌ను దొంగిలించడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ దొంగిలించినట్లు కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై హెచ్.సి శ్రీ పి.శివయ్యగారు కేసు నమోదు చేయగా సి.సి.ఎస్, ఎస్.ఐ శ్రీ బి.కృష్ణ కుమార్ గారు దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్ పగలకొట్టి దానిలోని కాపర్ వైరును మరియు దానిలోని కరెంట్ ఆయిల్‌ను దొంగతనానికి పాల్పడిన నిందితుడైన గుంటూరుకు చెందిన ధారవత్ నాగరాజు(35) గుర్తించి అతన్ని ది.05.11.2015న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన నిందితుడైన గుంటూరుకు చెందిన ధారవత్ నాగరాజు(35)పై నేరం రుజువు కావడంతో 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి.పద్మా గారు ది.19.9.18న ఇతనికి 4 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --